జిల్లాలో సరాసరి 17.2 మిల్లీమీటర్ల వర్షపాతం

ప్రజాశక్తి -కొవ్వూరు

జిల్లాలో గడిచిన 24 గంటల్లో 17.2 మిల్లీమీటర్ల సరాసరి వర్షపాతం నమోదైంది. గరిష్టంగా రాజమహేంద్రవరం అర్బన్‌లో 46.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా కనిష్టంగా కొవ్వూరులో 1.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. రాజమహేంద్రవరం రూరల్‌లో 44.6, నల్లజర్లలో 44.4, గోకవరంలో 45.8, సీతానగరంలో 21.6, పెరవలిలో 21.4, రాజానగరంలో 16.2, దేవరపల్లిలో 14.2, రంగంపేటలో 12.4, తాళ్లపూడిలో 12, బిక్కవోలులో 8.8, గోపాలపురంలో 8.6, కడియంలో 8.4, కోరుకొండలో 3.4, అనపర్తి, చాగల్లు మండలాల్లో 2.6 మిల్లీమీటర్ల చొప్పున వర్షం కురిసింది. అల్పపీడన ద్రోణి కారణంగా రానున్న మూడు రోజుల పాటు జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

రాజుకున్న ఫ్లెక్సీల రగడ

- కొవ్వూరులో రచ్చకెక్కిన కూటమి రాజకీయం
- ఎస్‌సి కమిషన్ చైర్మన్‌ను తొలగించాలని డిమాండ్
- ఎదుగుదల చూడలేక ఆరోపణలంటున్న మరో గ్రూపు
- అచ్చిబాబు ఉసి గొలుపుతున్నారంటూ విమర్శలు
- ఇరు గ్రూపులూ పోటాపోటీగా ప్రెస్‌మీట్‌లు

ప్రజాశక్తి -కొవ్వూరు

మొన్న జనసేన... నేడు టిడిపిలో గ్రూపు రాజకీయాలు మరోసారి రచ్చకెక్కాయి. తాజాగా ఫ్లెక్సీల రగడతో కొవ్వూరు కూటమి పార్టీలో గ్రూపు రాజకీయాలు తారాస్థాయికి చేరాయి. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి టివి.రామారావు సొసైటీ పదవుల కేటాయింపులో జనసేనకు అన్యాయం చేశారంటూ రోడ్డెక్కారు. అదే అంశంపై ఆ పార్టీలో మరో గ్రూపు నాయకులు తాము అడిగిన పదవులన్నీ కేటాయించారంటూ ప్రకటించారు. మలకపల్లి సొసైటీ మినహా, మిగతా పదవులు కేటాయించారని ఒక గ్రూపు నాయకులు సోషల్ మీడియా వేదికగా ప్రకటనలు చేశారు. ఈ ఘటనలో ఏకంగా రామారావుపై అధిష్టానం వేటు వేయడం చర్చనీయాంశమైంది. నియోజకవర్గ ఇన్‌చార్జిగా తొలగించడంతోపాటు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఆ పార్టీ అధిష్టానం వెల్లడించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఇప్పటికీ రామారావు ఒక గ్రూపుగా, ఆయన వ్యతిరేకించే నాయకులు మరో గ్రూపుగానూ వ్యవహరిస్తున్నారు. కొవ్వూరు జనసేన పార్టీ ఇలా రెండు గ్రూపులుగా విడిపోయింది.

టిడిపిలో పదేళ్లుగా కొనసాగుతున్న గ్రూపు రాజకీయాలు ఇప్పుడు మరింత ముదిరాయి. ఒక గ్రూపుపై మరో గ్రూపు నాయకులు ప్రెస్ మీట్‌లను వేదికగా చేసుకుని ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకోవడతో టిడిపి శ్రేణులు తలలు పట్టుకుంటున్నాయి. సోమవారం మీడియా సాక్షిగా జవహర్ సామాజిక వర్గానికి చెందిన అచ్చిబాబు గ్రూపు నాయకులు జవహర్‌పై పలు విమర్శనాస్త్రాలను సంధించారు. మంగళవారం మరో గ్రూపు నాయకులు జవహర్‌కు సానుకూలంగా ప్రెస్ మీట్ నిర్వహించడం హాట్ టాపిక్‌గా మారింది.

టిడిపిలో పదేళ్ల నుంచి వైరం:

గత పదేళ్ల నుంచి టిడిపిలో రెండు గ్రూపుల మధ్య వైరం ఉంది. ఎస్‌సి కమిషన్ చైర్మన్ కెఎస్.జవహర్ మంత్రిగా వ్యవహరించిన

జవహర్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శిస్తున్న గ్రూపు

జవహర్‌పై వ్యాఖ్యలను ప్రెస్‌మీట్‌లో ఖండిస్తున్న నాయకులు

సమయంలో ఈ విభేదాలు రచ్చకెక్కాయి. జవహర్ అచ్చిబాబును విబేధించడం గ్రూపు రాజకీయాలకు ఆజ్యం పోసింది. ఈ నేపథ్యంలోనే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రిగా పనిచేసిన జవహర్‌కు కొవ్వూరు టిక్కెట్టు ఇవ్వ కుండా అచ్చిబాబు గ్రూపు అడ్డుకుని సఫలీకృతమైంది. దీంతో అధిష్టానం ఆయన్ను అప్పట్లో తిరువూరు పంపింది. అక్కడ ప్రస్తుత హోం మంత్రి వంగలపూడి అనిత పోటీ చేసి ఓటమిని చవిచూశారు. తిరువూరులో జవహర్ ఓటమిపాలైన అనంతరం మళ్లీ కొవ్వూరు రాజకీయాల్లో తన గ్రూపును అంటిపెట్టుకుని రాజకీయాలు నడిపారు. ఈ క్రమంలోనే అధిష్టానం జవహర్‌కు ప్రాధాన్యం కల్పిస్తూ టిడిపి జిల్లా అధ్యక్షునిగా నియమించింది. కొవ్వూరు రాజకీయాల్లో కలుగజేసుకోరాదని ఆయనకు అధిష్టానం ఆంక్షలు పెట్టింది. గ్రూపులను సర్దుబాటు చేసేందుకు ఇద్దరు నేతలతో ద్విసభ్య కమిటీ ఏర్పాటు చేసింది. అయినప్పటికీ ఇరు గ్రూపులు మార్కు రాజకీయాలను నడుపుకుంటూ వచ్చారు. జవహర్ తన గ్రూపును కాపాడుకుంటూ పావులు కదుపుతున్నారు.కొవ్వూరులో పటిష్టంగా ఉన్న టిడిపిలో గ్రూపు రాజకీయాలకు ముగింపు పలకాలనే ఉద్దేశ్యంతో జవహర్‌కు పార్టీలతో సంబంధం లేకుండా రాజ్యాంగబద్ధమైన పదవిని కేటాయించారు. ఇది జవహర్ గ్రూపునకు మరింత బలాన్ని ఇచ్చింది. ఇటీవల పార్టీలో చేరిన మాజీ ఎంఎల్ఎ పెండ్యాల కృష్ణబాబు అల్లుడు(టిడిపి నేత పెండ్యాల అచ్చిబాబు అన్న అల్లుడు) ఎస్.రాజీవ్‌కృష్ణ చేరికను సైతం అచ్చిబాబు గ్రూపు విభేదిస్తుంది. దీంతో రాజీవ్‌కృష్ణ గ్రూపు జవహర్‌తో .జట్టుకట్టింది. ఇటీవల నియోజకవర్గంలో కొన్ని కార్యక్రమాల్లో ఇద్దరు నాయకులు కలుసుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం అయ్యింది. రాజీవ్‌కృష్ణకు ఇద్దరు జడ్‌పిటిసిలు, పలువురు ఎంపిటిసిల మద్దతు ఉండంతో జవహర్ గ్రూపునకు బలం పెరిగినట్లు అయింది.

జవహర్‌ను బర్త్ రఫ్ చేయాలి

కొవ్వూరులో ఎస్‌సి కమిషన్ చైర్మన్, మాజీ మంత్రి కెఎస్.జవహర్ ఫ్లెక్సీలు చించివేత టిడిపిలో పెద్ద దుమారం లేపింది. రెండు రోజుల క్రితం రాజమ హేంద్రవరంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఫ్లెక్సీలు చింపిన నిందితులను 23లోగా అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే 24న ఎస్‌పి కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో సోమవారం కొవ్వూరులో జవహర్ సామాజిక వర్గానికి చెందిన టిడిపి నాయకులు ప్రతిగా ప్రెస్ మీట్ నిర్వహించారు. ఎస్‌సి కమిషన్ పదవి నుంచి బర్త్‌రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావును కలిసి తమ నాయకుడు అచ్చిబాబు పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఫ్లెక్సీల చించివేతకు అచ్చిబాబుకు ఎలాంటి సంబంధం లేదని, బురద జల్లే ప్రయత్నాలు మానుకోవాలని హెచ్చరించారు. జవహర్ గ్రూపు కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తూ పార్టీ పరువు తీస్తుందని ఆరోపించారు. ఫ్లెక్సీల చించివేతపై పోలీసులకు సైతం ఫిర్యాదు చేశారని తెలిపారు.

మాజీ మంత్రి జవహర్ రాజ్యాంగబద్ధమైన ఎస్‌సి కమిషన్ చైర్మన్ పదవిలో కొనసాగడం మూలంగా అగ్రవర్ణాల నాయకులు వేధింపులకు పాల్పడుతున్నారని దళిత సంఘాల నాయకులు మంగళవారం ప్రకటించారు. జై దళిత ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చోళ్ల రాజు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న జవహర్ ఫ్లెక్సీలను చించి దళితులను మనోవేదనకు గురి చేస్తున్నారన్నారు. అచ్చిబాబు ఒక గ్రూపును జవహర్‌పై ఉసిగొలుపుతున్నారని ఆరోపించారు. మాల మహానాడు నాయకుడు మాసా ఆనంద్ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన సంస్థ చైర్మన్‌గా ఉన్న వ్యక్తిని గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క దళితుడి పైనా ఉందన్నారు. ఫ్లెక్సీలు చించడం, చైర్మన్ హోదాలో ఉన్న వ్యక్తిని అవమానకరంగా మాట్లాడటం బాధాకరమన్నారు. ఇది సరికాదన్నారు. దళితులు ఎదుగుతుంటే అణగదొక్కాలని చూస్తున్నారని రాజ్‌కుమార్ ఆరోపించారు. ఒకే పార్టీలో ఉంటూ అదే పార్టీకి చెందిన వ్యక్తిపై అవమానకరమైన వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఎస్‌సి కమిషన్ చైర్మన్‌కు రక్షణ కల్పించాలని కోరారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఈ ఘటనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాపాక సహదేవుడు, మాజీ కౌన్సిలర్ అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న అరుణ్ తదితరులు

ప్రజానాయకుడు అచ్యుతానందన్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రజానాయకుడు విఎస్.అచ్యుతానందన్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ అన్నారు. అచ్యుతానందన్ సంతాప సభను మంగళవారం సిపిఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు టిఎస్.ప్రకాష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి అరుణ్ మాట్లాడారు. సిపిఎం పూర్వ పొలిట్ బ్యూరో సభ్యులు, కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి విఎస్.అచ్యుతానంద్ సోమవారం అనారోగ్యంతో 102వ యేట మరణించారన్నారు. దేశంలో ప్రజానాయకులుగా గుర్తింపు పొందిన కొద్దిమందిలో ఆయన ఒకరన్నారు. ఆయన మరణం కమ్యూనిస్టు, ప్రజాస్వామ్య ఉద్యమానికి తీరని లోటు అన్నారు. కేరళ రాష్ట్రానికి 2006 నుంచి 2011 సంవత్సరం కాలంలో కార్మిక వర్గానికి, రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రిగా విలువైన సేవలు అందించారని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో తన 17వ ఏటనే ఉద్యమ ప్రస్థానాన్ని ప్రారంభించారన్నారు. కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘానికి నాయకత్వం వహించి భూస్వామ్య వ్యతిరేక పోరాటం నడిపారని తెలిపారు. 1940 ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నుంచి 1964 సిపిఎం తొలి కేంద్ర కమిటీ సభ్యులుగా, 1984 కేంద్ర పొలిట్ బ్యూరో సభ్యులుగా వివిధ స్థాయిలలో ఎనిమిదిన్నర దశాబ్దాల పాటు సేవలందించారన్నారు. కార్యకర్తలు అందరు ఆయన స్ఫూర్తితో మరిన్ని ప్రజా పోరాటాలు నిర్వహించాలని, విఎస్ ఆశయాలు ముందుకు తీసుకుని వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.పవన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ఎస్.మూర్తి, ఐ.సుబ్రహ్మణ్యం, ఎస్.రాజా, భాస్కర్, రాజేష్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలు : కేరళ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం పొలిట్ బ్యూరో పూర్వ సభ్యులు విఎస్.అచ్యుతానందన్ మృతికి సిపిఎం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం పట్టణ శాఖ ఆధ్వర్యంలో గంటి కృష్ణ అధ్యక్షత అచ్యుతానందన్ సంతాప సభను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జువ్వల రాంబాబు మాట్లాడారు. నూట రెండేళ్ల నిండు జీవితం గడిపిన విఎస్ అచ్యుతానందన్ ఎనిమిదిన్నర దశాబ్దాలకు పైగా, పీడిత వర్గాలు కార్మిక వర్గ ప్రయోజనాలకు అంకితం అయిన మహా నేత అని అన్నారు. ముఖ్యమంత్రిగా కేరళ ప్రజల సంక్షేమానికి అనేక చర్యలు తీసుకున్నారన్నారు. ఆధునిక కేరళగా తీర్చి దిద్దడంలో ముఖ్య భూమిక పోషించారన్నారు. కేరళలో అనేక పోరాటాలకు ఆయనే స్వయంగా నాయకత్వం వహించారని తెలిపారు. ఆయన ఆశయ సాధనలో అందరూ భాగస్వామ్యం కావడమే ఆయనకిచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో జి.డానియేల్, యర్రా శ్రీను, ఉస్మాన్ రాఘవ, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలులో...

నేటి నుంచి ఆర్‌బిఎస్‌కె కార్యక్రమాలు

ప్రజాశక్తి-గోకవరం

మండలంలో బుధవరం నుంచి ఆర్‌బిఎస్‌కె కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తామని కొత్తపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ తిరన్ తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆరోగ్య సిబ్బంది విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తారన్నారు. అనారోగ్య సమస్యలుంటే రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో డైస్ సెంటర్ నందు చికిత్స అందిస్తారని తెలిపారు. అతి త్వరలో వీరికోసం ఒక వెహికల్‌ను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు.

కానూరు అగ్రహారంలో 'సంచార చికిత్స'

ప్రజాశక్తి - పెరవలి

కానూరు పిహెచ్‌సి పరిధిలో కానూరు అగ్రహారం సచివాలయం వద్ద మంగళవారం 'సంచార చికిత్స- ఇంటింటికి డాక్టరు (వైద్యం)' కార్యక్రమం నిర్వహించారు. పిహెచ్‌సి వైద్యులు పి.తేజశ్రీ ఆధ్వర్యంలో పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందించారు. స్థానిక అంగన్‌వాడీ, పాఠశాలలను సందర్శించి వైద్య సేవలు అందించారు. వైద్యులు మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమలు కుట్టకుండా చూసుకోవాలన్నారు. కాచి చల్లార్చిన క్లోరినేషన్ కలిపిన నీటిని మాత్రమే తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసం వెంకన్న, టిడిపి నియోజవర్గ నాయకులు హనుమంతు సుబ్రహ్మణ్యం, ఎంపిహెచ్ఒ ఎ.రాజామోహన్, సూపర్‌వైజర్ కెవి.నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయంతో తీవ్ర అవస్థలు

సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలి
లైన్‌మ్యాన్‌లను నియమించాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేసి, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించాలని, తమ గ్రామాల్లో వెలుగులు నింపాలని మండలంలోని పసలపూడి, సత్యవాడ, వడ్లూరు గ్రామాల ప్రజలు, రైతులు విద్యుత్‌శాఖ మంత్రిని వేడుకుంటున్నారు. మండల ప్రజలకు అంతరాయం లేని, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామంటూ పాలకులు, అధికారులు ప్రకటనలు గుప్పించినప్పటికీ నేటికీ వీటికి పరిష్కారం దొరకలేదన్నారు. తరచూ విద్యుత్ అంతరాయానికి గురై అనేక అవస్థలు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా సరిహద్దు, పశ్చిమగోదావరి జిల్లా తేతలి-తణుకు సబ్ స్టేషన్ నుంచి సుమారు 12 కిలోమీటర్ల దూరం నుంచి విద్యుత్ సరఫరా కావడం, వ్యవసాయ భూముల మధ్యలో నుంచి విద్యుత్ స్తంభాలు, వైర్లు ఏర్పాటు చేయడంతో చిన్నపాటి గాలి వానలకే చెట్లు పడటం, వైర్లు తెగిపోవడం వంటివి జరుగుతున్నాయన్నారు. ఫలితంగా తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. ఉండ్రాజవరం మండలానికి చెందిన తమ గ్రామాలకు, ఉండ్రాజవరం నుంచి త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా జరిగేలా సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. పంచాయతీ తీర్మానంతో పసలపూడిలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు స్థలం సైతం కేటాయించినప్పటికీ పనులు ఎందుకు ప్రారంభించట్లేదని వారు ప్రశ్నిస్తున్నారు.

లైన్‌మ్యాన్‌లను నియమించాలి

గ్రామంలో లైన్‌మ్యాన్ లేక విద్యుత్ సమస్యలు పరిష్కారం కావట్లేదు. పక్క గ్రామం నుంచి రావాల్సి ఉండడంతో సమస్య పరిష్కారంలో జాప్యం జరుగుతుంది. ఏ గ్రామానికి ఆ గ్రామంలో లైన్‌మ్యాన్‌లను నియమించాలి.

- కట్టా గోపాలకృష్ణ, రైతు, పసలపూడి

సబ్ స్టేషన్ నిర్మించాలి

మా మూడు గ్రామాలకు సంబంధించి, పసలపూడి గ్రామంలో సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తే, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తొలగుతాయి. త్రీఫేస్ ద్వారా నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా ఏర్పాటు చేయాలి. వ్యవసానికి సక్రమంగా విద్యుత్‌ను అందించాలి.

- సుంకర చిన్న, రైతు. పసలపూడి

ఫ్లెక్సీల దుమారంపై దళితుల ఆగ్రహం

ప్రజాశక్తి- తాళ్లపూడి

నియోజకవర్గ పరిధిలోని పసివేదల గ్రామంలో నెలకొన్న ఫ్లెక్సీల దుమారంపై జవహర్ అభిమానులు, దళితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలానికి చెందిన కొంత మంది దళితులు మంగళవారం తాళ్లపూడిలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. టిడిపి ఎస్‌సి విభాగం రీజనల్ కో-ఆర్డినేటర్ ఆకుమర్తి చిన్న ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్‌సి కమిషన్ చైర్మన్‌ను పదవి నుంచి తప్పించాలంటూ, కొవ్వూరు టిడిపి నాయకులకు తొత్తులుగా పనిచేస్తున్న కొంతమంది దళితులు డిమాండ్ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది దళితుల ఆత్మాభిమానానికి అగ్రకులాల అహంకారానికి మధ్య జరిగే పోరాటమన్నారు. ఈ సమస్య 23వ తేదీ సాయంత్రంలోగా పరిష్కారం కాకుంటే 24న ఎస్‌పి కార్యాలయం ముట్టడి ఆగబోదని స్పష్టం చేశారు. తాము రాజకీయం చేయడం లేదని రాజ్యాంగబద్ధంగా నియమించిన ఎస్‌సి కమిషన్ చైర్మన్ పట్ల బడా నాయకుల చర్యలను ప్రశ్నిస్తున్నామని స్పష్టం చేశారు.దళితులను రక్షించడానికి కమిషన్ ఉంటే ఆ కమీషన్ రక్షించుకోవాల్సిన బాధ్యత దళితులపై ఉందన్నారు. తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పసలపూడి సుభాష్‌చంద్రబోస్, ఎంఆర్‌పిఎస్ నాయకులు పి.జయరాజు మాట్లాడుతూ 2014 నుంచి ఎంఎల్‌ఎగా, మంత్రి జవహర్‌గా పనిచేశారన్నారు. ఎస్‌సి కమిషన్ చైర్మన్‌గా నియమించబడినప్పటికీ ఆయనపై జమీందారుల వేధింపులు ఆగలేదన్నారు. పసివేదుల ఫ్లెక్సీ వివాదం ఎస్‌సిలపై దాడి వంటిదేనన్నారు. తమకు హక్కులు కల్పించిన బిఆర్.అంబేద్కర్‌ను అవమానించినట్లుగానే భావిస్తున్నామన్నారు. జవహర్ ఫ్లెక్సీలు చించిన వారు వెంటనే క్షమాపణలు చెప్పాలని, లేకుంటే కేసులు ఎదుర్కోక తప్పదన్నారు. నాయకులు కె.నరసయ్య, ఎం.వెంకట్రావు, కె.పోసియ్య తదితరులు మాట్లాడారు అచ్చిబాబు జమిందార్ ఎస్‌సి చైర్మన్ జవహర్‌పై కక్ష సాధిస్తున్నారన్నారు. నక్కా చిట్టిబాబు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో కె.వెంకట్రావు,నాగు, రాంబాబు, కె.సోమరాజు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ శాఖ మంత్రి రాక...

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొనేందుకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్యఅతిథిగా వస్తున్నారని టిడిపి మండల అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చివటంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో మంత్రితో పాటూ ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు పాల్గొంఆరని తెలిపారు. దీన్ని విజయవంతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

'పొలం పిలుస్తుంది'తో లాభసాటి వ్యవసాయం

ప్రజాశక్తి-గోకవరం

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకే కూటమి ప్రభుత్వం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి పి.రాజేశ్వరి రైతులకు సూచించారు. వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో మంగళవారం అచ్చుతాపురం గ్రామ సచివాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు అవగాహన కల్పిస్తూ పకృతి వ్యవసాయం ఆధునిక సాంకేతిక వ్యవసాయ పద్ధతులు, సమగ్ర ఎరువులు, పురుగు మందుల యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు సాధించొచ్చని వ్యవసాయ అధికారులు తెలిపారు. రసాయనాలు, పురుగుల మందులు వినియోగం తగ్గించాలన్నారు. అనంతరం వరి పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి పి.రిని, గవర్నమెంట్ హాస్పటల్ డైరెక్టర్ పిట్ట అరుణ్, ఆకుల కాశి, పంచాయతీ కార్యదర్శి ప్రణవ్, విఆర్ఒ బత్తుల దివాకర్ బాబు, వెటర్నరీ అసిస్టెంట్ చినబాబు,గ్రామ వ్యవసాయ సహాయకురాలు భాగ్య, రైతులు పాల్గొన్నారు.

చాగల్లు లిఫ్ట్‌ను పరిశీలించిన ఎంఎల్ఎ ముప్పిడి

ప్రజాశక్తి చాగల్లు

చాగల్లు ఎత్తిపోతల పథకాన్ని కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చాగల్లు ఎత్తిపోతల పథకం మోటర్లు మరమ్మతులకు రూ.1.50 కోట్ల అంచనాలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనలో భాగంగా ఎత్తిపోతల పథకాల మరమ్మతులకు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారన్నారు. నిధులు విడుదల కాగానే మరమ్మతులు పనులు పూర్తి చేయించి పథకాన్ని రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఆయన వెంట ఎఎంసి చైర్మన్ నాదల శ్రీరామ్‌చౌదరి, ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత

చాగల్లు : చాగల్లు మండలంలో పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.5,99,497 విలువ చేసే చెక్కులను ముప్పిడి వెంకటేశ్వరరావు లబ్ధిదారులకు మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆళ్ల హరిబాబు, ఎఎంసి చైర్మన్, నాదల శ్రీరామ్ చౌదరి , టిడిపి నాయకులు పాల్గొన్నారు

గుళికలు చల్లుతూ కార్మికుల అస్వస్థత

తాళ్లపూడి : మండలంలోని మలకపల్లి పంట పొలాల్లో గుళికలు చల్లుతున్న నలుగురు వ్యవసాయ కార్మికులు అస్వస్థతకు గురైన సంఘటన మంగళవారం జరిగింది. అస్వస్థతకు గురైన నందిగ రాజు, కదిలి గంగరాజు, గెడ్డం సత్యానందం, గర్శికూటి ముత్యాలరావులకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు హుటాహుటిన రాజమండ్రి ఆసుపత్రికి వెళ్లి కార్మికులను పరామర్శించారు. వారికి అందుతున్న వైద్య సేవలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఎంఎల్ఎ వెంట నియోజకవర్గ దిసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమని రామకృష్ణ, నాయకులు మద్దిపాటి ప్రకాశం తదితరులు ఉన్నారు.

జాబ్ మేళాలో 23 మంది ఎంపిక

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

నేషనల్ కెరీర్ సెంటర్‌లో నిర్వహించిన జాబ్ మేళాలలో 23 మంది ఎంపికయ్యారని జిల్లా ఉపాధి అధికారి హరీష్‌చంద్రప్రసాద్ తెలిపారు. జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఈ మేళాను నిర్వహించామన్నారు. పాటిల్ గ్రూవ్, శివానిక్, ఎస్ఎస్ఆర్ ఎల్‌టిఎల్ కంపనీలు ఈ ఇంటర్వ్యూలను నిర్వహించాయన్నారు. మొత్తం 49 మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారన్నారు.

కార్టూ'నిజం'



వ్యాపారులకు అన్యాయం జరగకుండా జోన్ల గుర్తింపు

అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలో ఏ ఒక్క వీధి వ్యాపారికి కూడా అన్యాయం జరగకుండా వీధులను జోన్ల వారీగా విభజించామని అడిషనల్ కమిషనర్ పివి.రామలింగేశ్వర్ తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో టౌన్ వెండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. గత కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని అనుసరిస్తూ వీధి వ్యాపారస్తుల చట్టం ప్రకారం పట్టణ ప్రణాళిక సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి రెడ్ జోన్, యాంబర్ జోన్, గ్రీన్ జోన్‌లను గుర్తించామన్నారు. నగర పరిధిలోగల వీధులన్నీ జోన్లు వారీగా విభజించి నివేదికను సిద్ధం చేశామన్నారు. విద్యా సంస్థలు, వైద్యశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, జంక్షన్‌లు, ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాలను రెడ్ జోన్లుగా ప్రకటించామన్నారు. నిర్దేశిత సమయాలు, నిర్దేశిత రోజుల్లో వ్యాపారాలు చేసుకునే ప్రాంతాలను యాంబర్ జోన్లుగా మిగతా ప్రాంతాలను గ్రీన్ జోన్లుగా ప్రకటించామన్నారు. మొత్తంగా నగర పరిధిలో 68 గ్రీన్, 17 యాంబర్, 63 రెడ్ జోన్లను గుర్తించామన్నారు. వీటిలో ఏమైనా సందేహాలు ఉంటే తెలియజేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. ముఖ్యంగా పుష్కర్



ఘాట్ సర్కిల్‌ను పూర్తిగా రెడ్ జోన్‌గా ప్రకటించగా.. కోటగుమ్మం శివుని విగ్రహం నుంచి పుష్కర్ ఘాట్ సర్కిల్ చివరి వరకు యాంబర్ జోన్‌గా గుర్తించినట్లు తెలిపారు. నగరంలో గతంలో 16 వేల మంది వీధి వ్యాపారులు ఉండేవారని, తాజాగా నిర్వహించిన సర్వేలో మరో 1,500 మంది కొత్త వీధి వ్యాపారులను గుర్తించామన్నారు. పెరిగిన వీధి వ్యాపారుల దష్ట్యా గ్రీన్ జోన్ల సంఖ్యను కూడా గతంలో కంటే పెంచామన్నారు. వీధి వ్యాపారుల జీవనోపాధికి ఎటువంటి నష్టం వాటిల్లకుండా, ఒక స్పష్టమైన యోచనాత్మక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ సమీక్షలో అసిస్టెంట్ సిటీ ప్లానర్లు బి.నాగలక్ష్మి, వి.కొండలరావు, ట్రాఫిక్ ఎస్ఐ అడపా శివాజీ, పిఎంఎం రామలక్ష్మి, ఫుడ్ లైసెన్స్ ఇన్‌స్పెక్టర్ రూకయ్య, టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె విరమణ

ప్రజాశక్తి - కొవ్వూరు

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె తాత్కాలికంగా విరమించారని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం.సుందర్‌బాబు ప్రకటించారు. మంగళవారం ఉదయం కూడా మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న సమ్మె డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం కార్మికుల్లో అసంతృప్తిని మిగిల్చిందన్నారు. కార్మికుల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుని సమస్యల్ని సానుకూలంగా పరిష్కారం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. గత సమ్మె కాలపు ఒప్పందాలు, సంక్షేమ పథకాలు అమలు విషయంలో ప్రభుత్వ సానుకూలంగా స్పందించకపోతే భవిష్యత్తు కార్యచరణ రూపొందించాల్సి ఉంటుందని హెచ్చరించారు. సమ్మె సందర్భంగా మద్దతు అందించిన సంఘాలకు సంస్థలకు పట్టణ ప్రజా నీకానికి అధికారులకు ప్రజాప్రతినిధులకు మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్యాలయానికి కార్మికులందరూ వెళ్లి గురువారం ఉదయం నుంచి సంపూర్ణంగా విధులకు హాజరవుతున్నట్లు తెలిపారు కార్మికులందరూ ఐక్యంగా ఉంటే హక్కులు సాధించుకోగమని సిఐటియు జిల్లా కార్యదర్శి బి.పూర్ణిమ రాజు అన్నారు. మున్సిపల్ కార్మిక సంఘ నాయకుడు పూజారి రవీంద్ర, కార్యదర్శి పూజారి వాసు, కోశాధికారి కళ్యాణ్, నాయకులు రాజేష్, శివశంకర జ్యోతి, రాజన అప్పారావు, కారకి దుర్గాప్రసాద్, అల్లం వాణిపూర్ణ, అల్లం వెంకటవరలక్ష్మి నాయకత్వం వహించారు.

నేరాలు ఘోరాలు

చోరీ సొత్తు స్వాధీనం

ప్రజాశక్తి - రౌతులపూడి

రౌతులపూడిలో ఇటీవల పెంటి మరియమ్మ ఇంటిలో జరిగిన చోరీకి సంబంధించి కేసులో చోరీకి గురియైన బంగారంతోపాటు, నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చోరీపై కేసు నమోదు చేసిన పోలీసులు సాంకేతిక ఆధారాలతో చోరీకి పాల్పడిన ఇద్దరు బాలురులను స్థానిక మరిడమ్మ తల్లి గుడి వద్ద మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 30 గ్రాముల బంగారం, రూ.30 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

బైక్ ఢీకొని యువకుని మృతి

ప్రజాశక్తి - కరప

మండలంలోని వేళంగి గ్రామంలోని దళమ్మ చెరువు గట్టు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..వేళంగి గ్రామంలో కొప్పిశెట్టి వారి పేటకు చెందిన కోసూరి వెంకటేశ్(22) కాకినాడ ఆదిత్య కాలేజీలో బిబిఎ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. మంగళవారం ఉదయం బైక్‌పై ఇంటి దగ్గర నుంచి బయలుదేరి కాకినాడ కాలేజీకి వెళ్తుండగా ధళమ్మ చెరువు గట్టు వద్ద ఒక గుర్తు తెలియని బైక్ వేగంగా నడుపుకుంటు వచ్చి వెంకటేష్‌ను ఢీకొట్టడంతో తలకు తీవ్రగాయమైంది. ప్రమాద సంఘటన తెలుసుకున్న క్షతగాత్రుని తండ్రి వెంకటేష్‌ను కాకినాడలో ఒక ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ టి.సునీత తెలిపారు.

ఫేక్ చలానాలపై ఫిర్యాదు

ప్రజాశక్తి - శంఖవరం

అన్నవరం దేవస్థానంలో కనకదుర్గ ఏజెన్సీ ద్వారా పనిచేస్తున్న కార్మికులకు ఇపిఎఫ్ నిధులు జమ చేయకుండానే చేసినట్లుగా ఫేక్ చలానాలు ఇచ్చి మోసం చేసిన ఏజెన్సీపై దేవస్థానం అధికారులు అన్నవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇటీవల ఇఒ వీర్ల సుబ్బారావు ఈ ఘటనకు సంబంధించి పూర్తి ఆధారాలతో సహా ఇపిఎఫ్ అధికారులకు వివరించారు. ఈ నేపథ్యంలో ఇఒ ఆదేశాలతో సంబంధిత అధికారులు రాజమహేంద్రవరం ఇపిఎఫ్ కార్యాలయంలో ఘటన వివరాలను సమర్పించి వారి సూచనల మేరకు సంబంధిత ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలని దేవస్థానం అధికారులు మంగళవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

మద్యం తాగి వాహనం నడుపుతున్న ఇద్దరు వ్యక్తులకు కోర్టు ఒక నెల జైలు శిక్ష విధించిందని ద్రాక్షారామం ఎస్ఐ లక్ష్మణ్ మంగళవారం తెలిపారు. వివరాలు ఇవి.. ద్రాక్షారామ ఎస్ఐ లక్ష్మణ్ తమ సిబ్బందితో అన్నయ్యపేట సెంటర్ వద్ద వాహనాలు తనిఖీ చేశారు. ఈ తనిఖీలో మద్యం తాగి వాహనం నడుపుతున్న మండపేటకు చెందిన ఆసపు శివ సత్యనారాయణ, ధవళేశ్వరానికి చెందిన పట్నాల రోహిత్ ఈ నెల 17వ ,19వ తేదీల్లో పట్టుబడ్డారు. వీరిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా రామచంద్రపురం ఎజెఎఫ్‌సిఎం కోర్టు మేజిస్ట్రేట్ నాగేశ్వరరావు నాయక్ నిందితులకు నెల రోజులు జైలు శిక్ష విధించారని ద్రాక్ష రమం ఎస్ఐ తెలిపారు.

ఆరుగురు సారా విక్రేతల అరెస్టు

ప్రజాశక్తి- గోకవరం

రాజమహేంద్రవరం జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారుల ఆదేశాల మేరకు కోరుకొండ ఎక్సైజ్ అధికారులు, సిబ్బందితో మంగళవారం వివిధ గ్రామాల్లో దాడులు నిర్వహించి సారాను విక్రయిస్తున్న ఆరుగురిని అరెస్టు చేశారని కోరుకొండ ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్‌బాలాజీ తెలిపారు. గోకవరం మండలం ఇటికాయలపల్లి, రంప ఎర్రంపాలెం, గంగంపాలెం, కోరుకొండ మండలం గాదరాడ గ్రామాల్లో ఈ దాడులు జరిగాయన్నారు. నిందితుల నుంచి 60 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేశామన్నారు. నిందితులను కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించామన్నారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - ఆలమూరు

216 ఏ జాతీయ రహదారిపై మండలంలోని మడికి అంతర రాష్ట్ర కూరగాయల మార్కెట్ సమీపంలో మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మతి చెందగా మరొకరు గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం... అమలాపురం రూరల్ ముక్కామల శివారు ఇరుసుమండకి చెందిన వెంపల చంద్రశేఖర్(50) ఐషర్ వ్యాన్ పై డ్రైవర్ గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో వ్యాన్‌ను నడుపుకుంటూ కొత్తపేట నుంచి రాజమహేంద్రవరం వెళ్తున్నాడు. ఇంతలో రావులపాలెం వద్ద బిక్కవోలు మండలంలోని ఊలపల్లికి చెందిన వాస వెంకట మురళి రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ వరకు వ్యాన్‌ను ఆపి లిఫ్ట్ అడిగి చంద్రశేఖర్‌తో ప్రయాణిస్తున్నాడు. ఈ క్రమంలో వ్యాన్ మడికి కూరగాయల మార్కెట్ సమీపానికి వచ్చేసరికి సాంకేతిక లోపంతో ఆగి ఉన్న లారీని వెనుక భాగంలో బలంగా ఢీకొంది. ఈ ఘటనలో డ్రైవర్ చంద్రశేఖర్ అక్కడికక్కడే మృతి చెందాడు. అదే వాహనంలో ప్రయాణిస్తూ వాహనంలో ఇరుక్కుపోయిన వెంకట మురళిను పోలీస్ సిబ్బంది, హైవే సిబ్బంది కలిసి ప్రొక్లెయిన్ సహకారంతో సుమారు రెండు గంటలపాటు శ్రమించి వెలికి తీశారు. దీంతో తీవ్ర గాయాలైన మురళీని అంబులెన్స్ లో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం చంద్రశేఖర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి, అనంతరం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి.నరేష్ తెలిపారు.

కేబిన్‌లోనే మృతి చెందిన డ్రైవర్ చంద్రశేఖర్

అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

సమీక్ష చేస్తున్న కలెక్టర్ ప్రశాంతి

అభివృద్ధి పనులపై నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్ పి.ప్రశాంతి మంగళవారం సమీక్ష నిర్వహించారు. నగర పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల ప్రగతిపై డివిజన్ల వారీగా వివరాలను సమీక్షించారు. వివిధ దశలలో ఉన్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ నేల గట్టిదనాన్ని బట్టి సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. స్లమ్ ప్రాంతాల్లో పూర్తిగా సిసి రహదారులే ఏర్పాటు చేయాలని సూచించారు. డ్రెయిన్ల నిర్మాణానికి సంబంధించిన టిడిఆర్ బాండ్లను దుర్వినియోగించే పరిస్థితి తలెత్తకూడదని స్పష్టం చేశారు. వర్షాకాలం నేపథ్యంలో వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా 17, 18, 19వ డివిజన్లలో మేజర్ డ్రెయిన్ నిర్మాణానికి క్షేత్రస్థాయిలో పరిశీలించి, అందుకు అనుగుణంగా అంచనాలు సిద్ధం చేయాలన్నారు. పుష్కర పనుల్లో భాగంగా చేపట్టిన రహదారులు వెడల్పు చేసే పనుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. నగరంలో నూతనంగా అభివృద్ధి చేసిన పార్కులను స్థానిక సొసైటీలు, అపార్ట్‌మెంట్ అసోసియేషన్లకు అప్పగించడం ద్వారా వాటి నిర్వహణ మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు. అలాగే ఇప్పటికే శంఖుస్థాపనలు చేసిన పనుల్లో జాప్యం లేకుండా చూడాలన్నారు. టెండర్లు పూర్తయిన పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో సూపరింటెండింగ్ ఇంజినీర్ కోటేశ్వరరావు, ఈఈలు మాధవి, రీటా, మదర్సా అలీ తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై కఠిన చర్యలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

పర్యావరణానికి పెనుముప్పుగా తయారైన ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అడిషినల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్ అన్నారు. జాంపేటలో మంగళవారం ఆయన పలు దుకాణాలను తనిఖీ చేశారు. ప్లాస్టిక్ విక్రయాలపై ఆరా తీశారు. నిషేధిత ప్లాస్టిక్ సామాగ్రిని అమ్మరాదని, ప్లాస్టిక్ విక్రయాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 75 మైక్రాన్ల కంటే తక్కువగా ఉన్న ప్లాస్టిక్ కవర్లతోపాటు డిస్పోజల్ గ్లాసులను ప్రభుత్వం పూర్తిగా నిషేధించిందన్నారు. వాటి వాడకం వల్ల కేన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశముందన్నారు. కనుక వ్యాపార వర్గాలు, వినియోగదారులు సహకరించాలన్నారు. జ్యూట్ బ్యాగులు, క్లాత్ సంచులను మాత్రమే వినియోగించాలని కోరారు.

తనిఖీలు నిర్వహిస్తున్న అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వర్

రాజమహేంద్రవరం నగరాన్ని ప్లాస్టిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

శ్రీవిజేతలో వరల్డ్ బ్రెయిన్ డే

ప్రజాశక్తి-తాళ్లపూడి

తాళ్లపూడి శ్రీ విజేత హైస్కూల్లో హెచ్‌ఎం డాక్టర్ జొన్నకూటి ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం వరల్డ్ బ్రెయిన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బయాలజీ టీచర్ ఎం.కరుణ విద్యార్థులకు బ్రెయిన్ మోడల్ చూపిస్తూ బ్రెయిన్ పనితీరును వివరించారు. దానిని ఆరోగ్యవంతంగా ఎలా ఉంచుకోవాలో తెలియజేశారు. మానసిక ఒత్తిడి తగ్గించుకునేందుకు ధ్యానం, యోగా చేయాలని సూచించారు. నాడీ కణాలు చురుగ్గా పనిచేసేందుకు ఫజిల్స్, పుస్తకాలు తరచూ చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కరిష్మా, గంగారత్నం, నిప్పీ, విజయరాజు, ఆలీ, వెంకట్, సలోమి, మేరీ, కిరణ్మయి, సాయిలత తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు నిత్యావసరాల పంపిణీ

ప్రజాశక్తి-నిడదవోలు

రోటరీ సెంట్రల్ క్లబ్ తరపున పైడి సురేష్ ఆధ్వర్యంలో జివివి.సత్యనారాయణ మనవరాలు గోనెల పావని పుట్టినరోజు సందర్భంగా హృదయాలయం మానసిక వికలాంగుల సంస్థకు నిత్యావసర సరుకులను మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ పైడి సురేష్, కార్యదర్శి ఎన్.చంద్రకిరణ్, ట్రెజరర్ జివివి.సత్యనారాయణ, రోటేరియన్లు బి.గోపాలకృష్ణ, ఎన్.సుబ్రహ్మణ్యం, బి.సత్యనారాయణ, కె.రామకృష్ణ, ఎం.మధుసూదన్ రావు, సేవా సంస్థ ఇన్‌ఛార్జి బలగం విశాలక్ష్మి పాల్గొన్నారు.

ఈ క్రాప్ నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - పెరవలి

రైతులు తప్పని సరిగా ఈక్రాప్ నమోదు చేయించుకోవాలని ఎఒ మేరీకిరణ్ సూచించారు. కాకపర్రులో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ క్రాప్‌లో నమోదు చేయిస్తే పంట నష్టం జరిగినప్పుడు ప్రభుత్వం నుంచి పరిహారం అందడానికి అవకాశం ఉంటుందన్నారు. ఉద్యాన అధికారి రోషిని మాట్లాడుతూ రైతులు తమ పంటలకు సంబంధించి ఎటువంటి సమాచారం కావాలన్నా తనను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పలువురు రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వ్యభిచార గృహ నిర్వాహకులను అరెస్ట్ చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ, పెద్దాపురం

పెద్దాపురంలో వ్యభిచార గృహం నిర్వహిస్తున్న వారిని గుర్తించి అరెస్టు చేయాలని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్.రమణి కోరారు. మంగళవారం మహిళా సంఘాల ఐక్య వేదిక సభ్యులు ఎస్‌పి బిందుమాదవ్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో వచ్చిన కథనాలను ఎస్‌పి దృష్టికి తీసుకువెళ్లారు. బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదుపై తక్షణమే కేసు నమోదు చేసి సంబంధిత బాధ్యులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. వ్యభిచార గృహ నిర్వాహకురాలు భారతికి సహకరించిన పోలీసులను గుర్తించి విధుల నుండి తొలగించి, వారిపై క్రిమినల్ చర్యలు తీసుకో వాలని కోరారు. బాధిత మహిళకు పునరావాసం కల్పించాలని కోరారు. ఎస్‌పిని కలిసిన వారిలో ఐక్య వేదిక నాయకులు మంగాదేవి, వెంకటలక్ష్మి, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు జి.భూలక్ష్మి ఉన్నారు. సిపిఎం పెద్దాపురం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్‌డిఒ కార్యాలయ ఎఒ మాధవరావు, డిఎస్‌పి శ్రీహరిరాజులను సిపిఎం మండల కార్యదర్శి దారపురెడ్డి క్రాంతికుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి వ్యభిచార గహాలు నడుపుతున్న వారు, వారికి సహకరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

నిలకడగా ముద్రగడ ఆరోగ్యం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికత్స పొందుతున్న మాజీ మంత్రి, వైసిపి పిఎసి సభ్యులు ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం నిలకడగా ఉందని ఆయన పెద్ద కుమారుడు ముద్రగడ వీర్రాఘవరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముద్రగడ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు ఆందోళన చెద్దవద్దని, దయచేసి ఎవరూ హైదరాబాద్ వెళ్ళవద్దని కోరారు. ఐసియులోకి ఎవరికి అనుమతి ఉండటం లేదని, త్వరలోనే ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగివస్తారని ఆయన తెలిపారు.

విరాళం అందిస్తున్న దాత రామకోటేశ్వరరావు

నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.1.28లక్షల విరాళం

ప్రజాశక్తి - నిడదవోలు రూరల్

మండలంలోని తిమ్మరాజుపాలెం గ్రామంలో ఉన్న కోటసత్తెమ్మ అమ్మవారి దేవస్థానంలో నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.1.28 లక్షల విరాళాన్ని మార్కొండపాడుకు చెందిన ఈదర రామకోటేశ్వరరావు అందించారు. తన భార్య గంగా భవాని జ్ఞాపకార్థం ఈ విరాళం అందించారు. ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ దేవులపల్లి రవిశంకర్‌కు ఈ మొత్తాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఎస్‌విఎకెఎ.శర్మ, ఆలయ సూపరింటెండెంట్ పి.శ్రీనివాస్‌రావు, రికార్డు అసిస్టెంట్ ఎల్.నారాయణ తదితరులు పాల్గొన్నారు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - నిడదవోలు

పట్టణంలో బుధవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ అధికారి ఎన్.నారాయణ అప్పారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 11 కెవి తీరుగూడెం ఫీడర్ మరమ్మత్తులు, ట్రీ కటింగ్ నిమిత్తం సుబ్బరాజు పేట, జ్యోతి కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, సింగవరం, తీరుగూడెం ఏరియా నందు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

34 బంగారు కుటుంబాల గుర్తింపు

ప్రజాశక్తి - గోపాలపురం

గోపాలపురంలో 34 బంగారు కుటుంబాలను గుర్తించామని ఎఎస్ఒ జోడాల వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి అనురాధ తెలిపారు. బంగారు కుటుంబాలను గుర్తించి మార్గదర్శలు ద్వారా వారి అవసరతలు తీర్చేందుకు పి4 కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. మంగళవారం గోపాలపురంలో పిఫోర్‌లో భాగంగా బంగారు కుటుంబాల ఎంపిక సర్వే నిర్వహించారు. గ్రామంలో పూరిగుడిసెలు, రేకుల షెడ్లలో ఉన్న పేదలను గుర్తించారు. పెంకె మహాలక్ష్మి, విధుల సంధ్య వారికి గల అవసరతలు తెలుసుకున్నట్లు తెలిపారు. మార్గదర్శులుగా నలుగురు వ్యక్తులు ముందుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒలు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు, డిజిటల్ అసిస్టెంట్‌లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

కోడి పందేలు ఆడుతున్న నలుగురు అరెస్ట్

ప్రజాశక్తి చాగల్లు

చాగల్లు మండలం చిక్కాల గ్రామ శివారులో మంగళవారం కోడిపందేలు ఆడుతున్న నలుగురిని అరెస్టు చేశామని ఎస్ఐ కె.నరేంద్ర తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు సిబ్బందితో దాడి చేశామన్నారు. నిందితుల నుంచి రూ.2,050 నగదు, కోడిని కత్తిని స్వాధీనం చేసుకున్నామన్నారు.

సత్యదేవ నర్సరీని సందర్శించిన సిఆర్‌పిఎఫ్ డిఐజి

ప్రజాశక్తి-కడియం

సిఆర్‌పిఎఫ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ అనీల్ మిన్జ్ మంగళవారం కడియపులంక శ్రీసత్యదేవ(పుల్లా చంటియ్య) నర్సరీని సందర్శించారు. ఆయనకు నర్సరీ అధినేత పుల్లా పెద సత్యనారాయణ మొక్కనిచ్చి స్వాగతం పలికారు. నర్సరీలో పలు రకాల మొక్కలను ఆయన ఆసక్తిగా తిలకించారు. మొక్కల ప్రత్యేకతలను, పెంపకం తీరుతెన్నులను నర్సరీ రైతు పెద సత్యనారాయణను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట సిఆర్‌పిఎఫ్ కమాడెంట్ ధర్మ ప్రకాష్, డిప్యూటీ కమాండెంట్ నితిన్ తదితరులు పాల్గొన్నారు.

దోమతెరల అందజేత

ప్రజాశక్తి - గోపాలపురం

ఎస్‌సి హాస్టల్ విద్యార్థులకు రెవెన్యూ అధికారుల సౌజన్యంతో దోమల తెరలను మంగళవారం అందించారు. ఎఎస్ఒ జోడల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల తహశీల్దార్, సిబ్బంది ఎస్‌సి హాస్టల్‌లో తనిఖీలు నిర్వహించారన్నారు. హాస్టల్లో దోమలు ఎక్కువగా ఉన్నాయని విద్యార్థులు తెలిపారన్నారు. దోమ తెరలు అందించాలని కోరారన్నారు. ఈ మేరకు రెవెన్యూ సిబ్బంది దోమ తెరలు ఇచ్చేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. ఎఎస్ఒ జోడాల వెంకటేశ్వరరావు, ఆర్ఐ నాగసునీత, సీనియర్ అసిస్టెంట్ హరీశ్, విఆర్ఎ మనోహర్, నాని కలిసి రూ.2వేల విలువైన దోమ తెరలను పిల్లలకు అందించామన్నారు. ఈ సందర్భంగా హాస్టల్ సిబ్బంది వారికి కృతజ్ఞతలు తెలిపారు.

SUMMONS
(Substitute service under order V rule 20 CPC as per orders of the Hon'ble Court)
IN THE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE:KAKINADA
O.S.No.1017 of 2023
Between :
Vasireddy Chakradhara Rao@Babji ..Plaintiff
and
1) Medapati Mani Kumari
2) Medapati Sai Kiran Reddy ...Defendants
To,
1. Medapati Mani Kumari, W/o. (Late) Ramesh Reddy, Age: 44 years, Occ: House Wife, R/o.Door No.3-16B-102/1, Santhi Nagar, Kakinada, Kakinada Junior Civil Judges Courts Jurisdiction. **(Defendant No.1)**
2. Medapati Sai Kiran Reddy, S/o. (Late) Ramesh Reddy, Age: 24 years, Occ: Private Employee, R/o Door No. 3-16B-102/1, Santhi Nagar, Kakinada, Kakinada Junior Civil Judges Courts Jurisdiction **(Defendant No.2)**
That as per the orders of the Hon'ble Court Notice is hereby Published that both of you shall appear before the Hon'ble Court on **21-08-2025** either in person or through your advocate at **10.30 A.M,** if both of you fail to appear the matter will be heard and decided by the Hon'ble Court as per Law. Hence this substitute service of suit summons published as per the orders of the Hon'ble Court dated:18-07-2025
BATCHU RAJESH, Advocate
#25-6-37/A, Ganjamvari Street, KAKINADA. Cell: 9848945055

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE, KAKINADA
A.S.No.16 / 2025
Between:
Vasamsetti Venkata Rama Kishore ...Appellant/Defendant
and
APEX Frozen Foods Ltd., a company represented by its Managing Director-cum-Chairman K.Satyanarayana Murthy, Regd. Office at Panasapadu Village, Samalkot Madal, by its authorized signatory Bikkina Ravindra. ...Respondent/Plaintiff
To:
APEX Frozen Foods Ltd., a company represented by its Managing Director-cum-Chairman K.Satyanarayana Murthy, Hindu, registered office at Panasapadu Village, Samalkot Mandal, by its authorised signatory Bikkina Ravindra, S/o. Ramakrishna Chowdary, Employee, D.No.7-5-17/18-CC2, Savithri Apartments, Veterinary Hospital Road, Ramaraopet, Kakinada.
పై నెంబరు అప్పీలులో రెస్పాండెంట్/వాది అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**01-08-2025** తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై అప్పీలు మీ పరోక్షమున తీర్మానించబడును. **(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)**
G.S.ప్రభాకరరావు, G.V.లక్ష్మి
అడ్వకేట్స్, డో.నెం.67-1-43/3, అశోక్‌నగర్ కాకినాడ, సెల్: 9441712729

మహారాజశ్రీ కొవ్వూరు IX వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం:612/2023
ఒ.ఎస్. నెం: 55/17
Between:
పిటిషనర్/వాది: శ్రీ అచంట సత్యనారాయణ, తండ్రి: లేటు సుబ్బారావు, హిందు, పురుషుడు, వయస్సు 70, సం॥లు, కూలి పని, డో.నెం. 2-15, వెంకటాపురిగూడెం గ్రామం, జీలుగుమిల్లి మండలం, ప॥గో॥జిల్లా, కె.ఎస్.సి.జెసి.
మరియు
రెస్పాండెంట్స్:
1. ఏలురు రోమన్ క్యాథలిక్ చర్చి అఫ్ ఇండియా మరియు మరికొందరు
7. శ్రీమతి. కొయ్యలముడి భ్రమరాంబ, భర్త: సత్యనారాయణ, హిందు, పురుషుడు, వయస్సు 56 సం॥లు, డో.నం 3-144, గంగవరం గ్రామం, అన్నవరావుపేటా, మండలం, ప॥గో॥జిల్లా, కె.ఎస్.సి.జెసి.
9. శ్రీ అచంట నాగేస్వరరావు, తండ్రి: సత్యనారాయణ, హిందు, పురుషుడు, వయస్సు 71 సం॥లు, డో.నం 3-22, గౌరీపట్నం గ్రామం, దేవరపల్లి మండలం, ప॥గో॥జిల్లా, కె.ఎస్.సి.జె.సి.
10. శ్రీ అచంట శ్రీరామచంద్రమూర్తి, తండ్రి: సత్యనారాయణ, హిందు, పురుషుడు, వయస్సు 68 సం॥లు, డో.నం 3-22, గౌరీపట్నం గ్రామం, దేవరపల్లి మండలం, ప॥గో॥జిల్లా, కె.ఎస్.సి.జె.సి.
13. శ్రీమతి. ఆంద్రు సత్యవతి, భర్త : సత్యనారాయణ, హిందు, పురుషుడు, వయస్సు 65 సం॥లు, తాళ్ళురు గ్రామం, జగ్గంపేట మండలం, ప॥గో॥జిల్లా, కె.ఎస్.సి.జెసి.
14. ఆంద్రు కిషోర్, తండ్రి: సత్యనారాయణ, హిందు, పురుషుడు, వయస్సు 50సం॥లు, తాళ్ళురు గ్రామం, జగ్గంపేట మండలం, ప॥గో॥జిల్లా, కె.ఎస్.సి.జెసి.
పై నంబరు యాడ్ పార్టీ పిటిషన్లో 7, 9, 10, 13, 14 రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు నుండి కోర్టు ద్వారా, పోస్టు ద్వారా నోటీసులు పంపించియున్ననూ మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం పై నెంబరు పిటిషన్ ది. 28-07-2025 తేదిన ఉదయం గం॥ 10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట వ్యక్తిగతంగా గాని, న్యాయవాది ద్వారా గాని హజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్పు నిర్ణయించబడునని ఇందుములమూగా తెలియచేయడమైనది.
వాయిదా తేది: 28-07-2025
స్థలం:కొవ్వూరు శ్రీ దుగ్గిరాల తాతారావు
ది.వి 18-07-2025 అడ్వకేట్/పిటిషనర్/వాది

కోర్టు వాయిదాలకు గైర్హాజరైన నిందితునికి రిమాండ్

ప్రజాశక్తి - గోపాలపురం

హత్య కేసులో నిందితుగా ఉండి, బెయిల్‌పై బయటకు వచ్చి కోర్టు వాయిదాలు హాజరుకాకుండా తప్పించుకు తిరుగుతున్న నిందితుడు మర్రి శేఖర్‌ను గోపాలపురం పోలీసులు అరెస్టు చేశారు. అతన్ని కోర్టులో హాజరు పరిచారు. నిందితునికి 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ పి.మనోహర్ తెలిపారు. 2016లో మండలంలోని కరగపాడు గ్రామంలో జరిగిన హత్య కేసులో శేఖర్ నిందితునిగా ఉన్నాడు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి- పెరవలి

మండలం కాకరపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డాన్ బాస్కో నవజీవన్ బాల భవన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా కోఆర్డినేటర్ తేజ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ లిఫ్ట్ చేయరాదన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. స్థానిక ప్రభుత్వ అధికారులతో కలసి, తమ సంస్థ తరపున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సురక్షితమైన డిజిటల్ పౌరులుగా ఉండేందుకు, సైబర్ నేరాలపై వివిధ రకాల ప్రజలకు అవగాహన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేరం జరిగిన గంటలోపే 1930 నెంబర్ కు కాల్ చేస్తే బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీరామచంద్రమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యక్తిపై యువకుల దాడి

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం మండలంలో గోకాడ సూరిబాబు అనే వ్యక్తిపై ఇద్దరు యువకులు దాడి చేసి గాయపరిచారు. తన ఇంటి సమీపంలో యువకులు ఫ్రీ ఫైర్ ఆడుతూ న్యూసెన్స్ చేస్తున్నారని అడిగినందుకు ఈ దాడి జరిగినట్లు సూరిబాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీతానగరానికి చెందిన కోట శివ, కోట నాని అనే ఇద్దరు యువకులు ప్రతిరోజూ సూరిబాబు ఇంటి పక్కన ఫ్రీ ఫైర్ ఆడుతూ శబ్దం చేస్తున్నారు. ఇది న్యూసెన్స్‌గా మారడంతో సూరిబాబు ఆదివారం రాత్రి వారిని ప్రశ్నించారు. దీంతో ఆగ్రహించిన యువకులు సూరిబాబుపై దాడికి తెగబడ్డారు. ఇటుకతో సూరిబాబు తలపై కొట్టడంతో పాటు చేతులతో పిడిగుద్దులు గుద్దినట్లు బాధితుడు పేర్కొన్నారు. ప్రస్తుతం సూరిబాబు రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితుడు ఇచ్చిన వాంగ్మూలం మేరకు సీతానగరం ఎస్ఐ రామ్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అన్నందేవుల చంటిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

ప్రజాశక్తి-కడియం

అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించిన మాధవరాయుడు పాలేనికి చెందిన అన్నందేవుల చంటిపై చర్యలు తీసుకోవాలని దళితులు మంగళవారం కడియం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కడియం మండలంలోని జేగురుపాడులో దళితులకు 1977లో సర్వేనంబర్ 10లో 5.58 ఎకరాలను అప్పటి ప్రభుత్వం కేటాయించిందని, అలాగే సర్వేనంబర్ 84,86లో సుమారు 10ఎకరాల భూమిని మాధవరాయుడు పాలెం గ్రామ దళితులకు కూడా అప్పటి ప్రభుత్వం కేటాయించిందని ఫిర్యాదు దారులు తెలిపారు. ఇటీవల కాలంలో మాధవరాయుడు పాలేనికి చెందిన చంటికి జేగురుపాడులోని దళితుల భూమిపై కన్ను పడిందన్నారు. దీన్ని కబ్జా చేసేందుకు ఈ భూమికి సమీపంలోని చైతన్యనగర్ ప్రాంతానికి చెందిన కొంతమందిని ఉసిగొల్పి గొడవలు సృష్టిస్తున్నారని తెలిపారు. తమ భూమిలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించుకొన్నామని, కానీ అన్నందేవుల చంటి స్థానిక రెవెన్యూ అధికారులను, పోలీస్‌లను, తన రాజకీయ పలుకబడిని ఉపయోగించి అంబేద్కర్ విగ్రహాన్ని ఆనవాళ్లు లేకుండా చేయించారన్నారు. చంటిని, అతని అనుచరులపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టం కింద అరెస్టు చేయాలని, విగ్రహాన్ని అక్కడే ప్రతిష్ఠించాలని జేగురుపాడు ఎస్‌సి ఫిషర్‌మెన్ సొసైటీ ప్రెసిడెంట్ సాకా కిరణ్‌కుమార్, మాజీ ప్రెసిడెంట్ బళ్ల అన్నవరం, మద్దుకూరి సూరిబాబు, ఎం.మునియ్య తదితరులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రాజానగరం

రాజానగరం వద్ద జాతీయ రహదారిపై నరేంద్రపురం సెంటర్లో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ నారాయణమ్మ తెలిపిన వివరాల మేరకు ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామానికి చెందిన చవల శ్రీనివాస్(38) స్కూటర్‌పై గ్రామాల్లో తిరుగుతూ రాగి కడియాలు అమ్ముకుంటాడు. నరేంద్రపురం జాతీయ రహదారి డివైడర్ పక్క నుంచి వెళుతుండగా లారీ ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

In the Court of the Principal Junior Civil Judge at Kakinada
O.S. No. 543/2020
Between:
Central Bank of India, Sarpavaram Junction Branch, Opposite to Boat Club, Pithapuram Road, Kakinada ...Plaintiff
AND
Chinni Satya Venkata Ramakrishna and another ...Defendants
To:
D-2: Kanchustambham Venkata Satya Prasad, S/o. K.V.Reddy, Business, Prop: Saibhya Agro Storage, Dharmavaram, D.No. 69-317/5A, Nagavanam, Prathipadu Mandal.
పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 25-7-2025 సం॥ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు పై శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పి.రమాకాంత్, అడ్వకేట్
కాకినాడ, సెల్: 9849215992

MUNICIPAL CORPORATION, RAJAMAHENDRAVARAM
ENGINEERING SECTION
Request for Proposal **Dated: 22-07-2025**
Request for Proposal are invited for the following work from the eligible contractors only.

Sl.No.	RFP / NIT No.	Name of the work
1	160/MCR/RFP/ 2025-26	Appointment of 3rd Party Quality Control Agency for all Engineering Works in Rajamahendravaram Municipal Corporation

RFP can be downloaded from e-procurement web site www.apeprocurement.gov.in in Service Sector from **Dt. 22-07-2025 at 02.00 P.M** on wards. Last date of time of receipt of RFP on or before **Dt. 06-08-2025 upto 2.30 PM.**
Sd/- **P.PRASANTHI,** IAS,
Commissioner (FAC)
Municipal Corporation, Rajamahendravaram

మహారాజశ్రీ పెద్దాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No.10 of 2019
O.S.No.105 of 2015
Between
పరకాల శ్రీరామ్ ...D.Hr
And
నేలప్రోలు ప్రభాకరరావు ...J.Dr
J.Dr. నేలప్రోలు ప్రభాకరరావు S/o.పాపయ్య, వయస్సు 60 సం॥లు, BSNL.రిటైర్డ్ సీనియర్ సెక్షన్ సూపర్‌వైజర్,D.No.29/538,N.T.R..నగర్, జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం J.C.J., ప్రస్తుతం ఏలూరు జిల్లా.
పై నెంబరు పటిషన్ ది. 25-07-2025వ తేదీన వాయిదా అయి వున్నది. ఆ రోజున మీరు స్వయంగా కాని మీ న్యాయవాదితో కాని ఉదయం 10.30 గంటలకు పై కోర్టు నందు హాజరు అయి మీ వాదనను తెలుపుకొనవలెను. లేనియెడల శ్రీ కోర్టు వారు మీకు పరోక్షంగా తీర్పు చెబుదురు.
(శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం)
పెద్దాపురం **M.K.MOHIUDDIN**
22-07-2025 ADVOCATE PEDDAPURAM

మాహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ప్రత్తిపాడు
O.S. No. 232/2021
Between:
బ్రాంచి మేనేజర్, ఇండియన్ బ్యాంక్, అన్నవరం ...వాది
మరియు
ఆకాష్ డైరీ జాయింట్ లయబిలిటి గ్రూప్, వెంకటాపురం ప్రెసిడెంట్: ఏనుగు మల్లారావు వగైరా ...ప్రతివాదులు
To:
5వ ప్రతివాది: గాది సత్తిబాబు, తండ్రి: రాములు, 55 సం॥లు పాలవ్యాపారం, ఇంటి నెం. 1-96, వినాయకుడి గుడి వీధి, వెంకట నగరం, ప్రత్తిపాడు మండలం, ప్రత్తిపాడు కోర్టు పరిధి.
పై నెంబరు దావాలో మీకు ఎన్ని పర్యాయములు సమన్లు జారీ చేసినా, మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. 28-07-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం 10-30 ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరు అయ్యి మీ అభ్యంతరములు తెలియజేయవలెను. లేని యెడల, మీ పరోక్షమందు తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
మంగిపూడి సూర్యనారాయణమూర్తి
అడ్వకేట్ & నోటరి పబ్లిక్
పెద్దాపురం పెద్దాపురం - 533437
20-07-2025 సెల్: 9246690079